RASHMIKA



## 'పీలింగ్స్' కు..
# ఫ్యాన్స్ ఫిదా

సినిమా : తెలుగు రాష్ట్రాల్లో పుష్ప మేనియా పీక్స్ కు చేరింది. అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప-2: ది రూల్ చిత్రం డిసెంబరు 5న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా ఈ చిత్రం నుంచి పక్కా మాస్ మసాలా సాంగ్ రిలీజైంది. 'పీలింగ్స్' అంటూ సాగే ఈ గీతానికి దేవి శ్రీ ప్రసాద్ బాణీలు అందించారు. చంద్రబోస్ సాహిత్యం సమకూర్చారు. ఈ పాట ఆరంభంలో వచ్చే మలయాళ లిరిక్స్ ను సిజు తురావూర్ రచించారు. ఈ పాటలో బన్నీ మార్కు ఫుల్ ఎనర్జటిక్ స్టెప్పులను చూడొచ్చు. 'పీలింగ్స్' సాంగ్ యూట్యూబ్ లో విడుదలైన గంటలోనే 2 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి.



# రాజాసాబ్ .. అవుట్ పుట్ అదిరింది



తెలుగులో తొలి సినిమానే ప్రభాస్‌తో చేయడం పట్ల చాలా ఎక్జయిటింగ్‌కు లోనవుతోంది నటి మాళవిక మోహన్. రాజాసాబ్ షూటింగ్ దాదాపు పూర్తయింది. ఇది నా తెలుగు డెబ్యూ సినిమా. అంతేకాదు ఇది నా ఫేవరేట్ హీరో ప్రభాస్ సినిమా. రాజాసాబ్ అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని చెప్పింది. మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ హీరోయిన్ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. తాజాగా మీడియా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. రాజాసాబ్‌లో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజా టాక్ ప్రకారం రాజాసాబ్‌లో ఓ పాట పెండింగ్‌లో ఉంది. 2024 ముగిసే లోపు ఇటలీలో షూట్ పూర్తి చేయనున్నారట.

MALAVIKA

# ఐటం సాంగ్ చేస్తే సినిమా హిట్టే

సినిమా : తమన్నా ఐటం సాంగ్స్ చేస్తే సినిమా హిట్టు. మహేశ్ బాబు.. సరిలేరునీకెవ్వరూ ... రజినీ జైలర్ సినిమా.. తాజాగా స్త్రీ 2 మూవీలోను .. ఐటం సాంగ్స్ చేయడమే నిదర్శనం. స్త్రీ 2 అయితే ఏకంగా సూపర్ హిట్ అయి 900 కోట్లు వసూలు చేసింది. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజినీ సార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశానన్నారు. అంతేతప్ప ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.



TAMANNAAH